# Community Meeting held on Dravidian University Adopted Villages in the part of Unnat Bharat Abhiyan

తేది: 28.02.2020

కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'ఉన్నత భారత్ అభియాన్' కార్యక్రమంలో భాగంగా ద్రావిడ విశ్వవిద్యాలయం దత్తత గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తోంది. జనవరి నెలలో నిర్వహించిన ఇంటింటి సర్వేలు, గ్రామ సభలు ఆధారంగా దత్తత గ్రామాలలో బాల్య వివాహాలు, బాల కార్మికుల నిర్మూలన, మద్యపానం, ఓపెన్ డిఫెక్షన్, పూర్ శ్యానిటేషన్ మొదలైన సమస్యలను గుర్తించి, సమస్యలపై అవగాహన సదస్సులను నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా ఈ నెల 23వ తేదీ కోటచెంబగిరి గ్రామంలో, 26న యామగానిపల్లె గ్రామంలో, 28వతేదీన చీకటిపల్లె గ్రామంలో పై సమస్యలపై వీడియో ప్రదర్శనలు ద్వారా అగాహన సదస్సులు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా చీకటిపల్లెలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కుప్పం ఆయుష్ వైద్యాధికారి డా.ఎస్.ప్రపూర్ణ గారి సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 157 మంది గ్రామస్థులు ఉచితంగా వైద్యం మరియు మందులను అందించినట్లు **వర్శిటీ ఉన్నత భారత్ అభియాన్ సెల్ కోఆర్డినేటర్ డా.యశోద** తెలిపారు. అదేవిధంగా గ్రామస్థులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి శ్రీలక్ష్మి, గ్రామ వాలంటీర్లు, సంఘమిత్ర మహిళలు పాల్గొన్నారు.

